# ఈ తరం ప్రేమకథ

రచన:
ఎగుమామిడి అయోధ్యారెడ్డి

రవి, రాజా బస్‌స్టాండులో అడుగుపెట్టేసరికి హైదరాబాదు వెళ్ళే సూపర్ ఎక్స్‌ప్రెస్ కదలడానికి సిద్ధంగా వుంది. మిత్రులిద్దరూ ఆదుర్దాగా బస్సు వేపు పరుగెత్తారు. అప్పటికే కండక్టరు బెల్ కొట్టేశాడు. మిత్రద్వయం డోర్ తెరుచుకుని లోనికి దూకటం ఆలస్యం బస్సు బయలుదేరింది.

అదృష్ట వశాత్తూ బస్సులో జనం ఎక్కువ లేరు. రవీ, రాజా ఇద్దరు కూర్చునే ఒక సీట్లో చతికిలబడి "హమ్మయ్య" అని నిట్టూర్చారు.

"టికెట్ ప్లీజ్!" కండక్టరు ముందుకు వచ్చి చేయి చాచాడు.

రాజా జేబులోంచి వంద రూపాయల నోటు తీసి కండక్టరు చేతిలో వుంచాడు. "హైదరాబాదు వరకు రెండు టికెట్లివ్వండి"

కండక్టరు టికెట్లు చించి, పంచ్ చేశాడు. వాటితో పాటు కొన్ని ఐదు రూపాయల నోట్లూ, కొద్ది చిల్లరా రాజా చేతికిచ్చి ముందుకు వెళ్ళిపోయాడు.

సూపర్ ఎక్స్‌ప్రెస్ చాలా దూరం వచ్చేసింది. కిటికీలోంచి గాలి విసురుగా లోపలికి దూసుకు వస్తోంది. కిటికీ ప్రక్కనే కూచున్న రవి క్రాపింగ్ ఎప్పుడో చెదిరిపోయింది. ముందర ముందరగా వెంట్రుకలన్నీ కనుబొమ్మల మీదకు వస్తున్నాయ్. కుడి చెయ్యెత్తి వాటిని వెనక్కి నెట్టేసి తలతిప్పి బస్సంతా ఓసారి కలియజూశాడు రవి.

వెనకాల మూడు నాలుగు సీట్లు ఖాళీగా వున్నాయ్. తతిమ్మా వాట్లో జనం కూర్చున్నారు. రకరకాల మనుషులు! రకరకాల మనస్తత్వాలు!!

ఒకరినొకరు పరిచయం లేకపోయినా సరే! పరిచయం కల్పించుకుని లోకాభి రామాయణం వల్లించుకుంటున్నారు.

కొందరు పేపర్లో తలదూరుస్తే, కొందరు నిద్రాదేవిని ఆహ్వానిస్తున్నారు. కొందరు కిటికీల్లోంచి తలను కొద్దిగా బయటకు దూర్చి, కదిలే ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించటంలో మునిగిపోతే, మరి కొందరు పేపరు పొట్లాల విప్పి చిన్నచిన్నగా నోటికి పని కల్పించటం ప్రారంభించారు.

బస్సులోని ప్రతిఒక్క ప్రయాణికుడూ ఏదో వ్యాపకంలో నిమగ్నమైపోవడం, అంతా యాంత్రికంగా జరిగిపోతుండడం రవికి గమ్మత్తుగా తోచింది. 'అవును మరి! అక్కడ కావల్సింది టైమ్ పాస్ చేయటం. అదే ముఖ్యం' తనలో తాను నవ్వుకున్నాడు రవి.

'బస్సు ప్రయాణంకంటే రైలు ప్రయాణమంటేనే తనకు ఇష్టం' ఈ టైమ్ పాస్ అనేది ప్రయాణాల్లో సర్వసాధారణ విషయమే అయినప్పటికీ ట్రెయిన్‌కూ, బస్సుకూ చాలా వ్యత్యాస ముంటుంది.

ట్రెయిన్‌లో అయితే (చోటు దొరికితే) హాయిగా నిద్రపోవచ్చు. ఒకే విధమైన చప్పుడుతో, లయబద్ధంగా నడుస్తుంది, రైలు అయితే! కాని బస్సుల్లో అలా కాదు. ఇందులో చోటు చాలా తక్కువ. స్థిమితంగా కూచోవాలి తప్పితే నిద్రపోగూడదు. ఆ నిద్ర అయినా చాలా గమ్మత్తుగా వుంటుంది.

కిటికీమీదనో, ప్రక్క ప్రయాణికుని భుజంమీదనో, తలను మాత్రం వాల్చేసి, నిద్రను సంక్రమించాల్సి వస్తుంది. ఇది చాలా ఘోరమైన పరిస్థితి. ఇంకా దౌర్భాగ్యమైంది కూడా. అలా తలాన్చిన భుజం తాలూకు మనిషి మనకు గుర్తున్నవాడై వుండాలి. లేదా పరిచయస్థుడైన కావాలి బంధువో, స్నేహితుడో ఐతే ఇంకా మంచిది లేకపోతే (ఇందులో ఏ వొక్కటైనా అయివుండకపోతే) ఆ వ్యక్తి నిద్రపోయేవాడ్ని లేపి, కూచోబెట్టి—

"ఏమయ్యా! ఇది పది మంది ప్రయాణం చేసే బస్సనుకున్నావా? లేక నీ ఇల్లనుకున్నావా? నా భుజం వుండాలా వద్దా? అత్తవారిచ్చిన సోఫా-కమ్-బెడ్ అనుకున్నావేమిటి నా భుజం? దర్జాగా వాలి నిద్రపోతున్నావ్? కాస్త కుదురుగా కూచోలేవూ!"

Use Always . . .




REGD. No. 300188

ARE THE BEST IN THE MARKET

అంటూ వేసే చివాట్లకు నిద్ర ఎగిరిపోవడమే కాకుండా తల వాచిపోతుంది.

బస్‌లో నిద్రపోయే ప్రయాణీకులంటే రవికి అత్యంత జాలి. ఎందుకంటే అది నిద్ర అనే బదులు ఓ అవస్థ అంటే బాగుంటుంది. పట్టీ పట్టని అవస్థ! విషాదకరమైన అనుభవం. ఒక వేళ డ్రైవరు సడెన్ బ్రేక్ వేశాడంటే నిద్ర సంగతి దేవుడెరుగు! తల ముందుకు తూలి ఇనుప రాడ్‌ను గుద్దుకోవడం ఖాయం. ఇక నుదుటిమీద నిమ్మకాయంత బొప్పి లేవటం మరీమరీ ఖాయం.

"ఓరేయ్ రవి! టైమెంతయిందిరా ?"

ఆలోచనల్లో మునిగిపోయిన రవి ఉలిక్కిపడి లేచి స్నేహితుడి వైపు చూశాడు. వాచీ చూసి టైము చెప్పాడు.

బస్సు చాలా వేగంగా ముందుకు వెళుతోంది. డ్రైవర్ ఏకాగ్రతగా డ్రైవ్ చేస్తున్నాడు. ఎప్పుడూ ఏదో వ్యాపకంలో మునిగిపోయే రవికి ఊరికే అలా సీట్లో కూచుంటే విసుగేసింది. అతని భుజంమీద తలాన్చి రాజు మెల్లగా నిద్రా ప్రయత్నంలో పడిపోయాడు.

"వెధవ! కాస్త వీలు దొరికితే చాలు నిద్రకుపక్రమించటమే!" చీకాగ్గా రాజును తట్టి లేపాడు రవి. "ఒరేయ్! బస్సులో కూడా నిద్రేనా? నిమ్మళంగా కూచుని ఏడువ్!" అన్నాడు కాస్త బిగ్గరగా.

రాజు లేచి అటూ ఇటూ చూశాడు. తర్వాత సీటులో పోజీషన్‌గా కూచుని ప్రశ్నించాడు "రవీ! మన మెంతవర కొచ్చామురా!"

"నాకేం తెల్సురా! ఈ రూటు కొత్త! బహుశా కరీం నగర్ దాటేశా మనుకుంటా" అని రవి అనడంతో రాజు మరింకేమీ ప్రశ్నించకుండా ఎయిర్ బ్యాగ్‌లోంచి న్యూస్ పేపరు తీసి అందులో తల దూర్చాడు.

రవికి న్యూస్ పేపరంటే పరమ చికాకు. సినిమా బొమ్మలు తప్పిస్తే ఎన్నడూ దేశంలో ఏం జరుగుతోందనే ఆసక్తితోనైనా వార్తలు చదివి ఎరుగడు. అందుకే రాజు న్యూస్ పేపర్లో తలదూర్చగానే రవికి ఏమీ తోచలేదు. తలతిప్పి అటువాళ్ళవైపు చూశాడు. అంతా నిశ్చింతంగా కూచుని కబుర్లలో మునిగివున్నారు. అందర్లోకి ఎదుటి సీట్లో, చివరగా కూచుని విజయచిత్ర పేజీలు తిరగేస్తున్న ఒక అమ్మాయిమీద ఆగిపోయాయి రవి చూపులు. పల్లెటూరి పిల్లలా వుంది చూడగా. రెండు జడలు వేసి మామూలు వాయిల్ చీర కట్టింది. రవి చూపుల్ని ఆ అమ్మాయి ఆకర్షించలేదు కాని, ఆమె వొడిలోవున్న రకరకాల పత్రికల దొంతర ఆకర్షించింది.

రవి ఎక్కడికి వెళ్ళినా చేతిలో పత్రికో, పుస్తకమో తప్పకుండా వుంటుంది. కాని ఈ సారి అలా ఏమీ తెచ్చుకోలేదు. రాజు తొందరవల్ల ఓ నవలైనా బ్యాగ్‌లో వేయడానికి తీరిక లభించలేదు. బుక్ స్టాల్లో ఏదైనా పత్రిక కొనుక్కుందా మనుకుంటే, వీళ్ళు బస్ స్టాప్ కొచ్చే సరికే ఎక్స్‌ప్రెస్ బయల్దేరడానికి సిద్ధంగా వుంది.

అందుకే ఆ అమ్మాయి వొడిలో వున్న పత్రికలు రవి దృష్టిని అంతగా ఆకర్షించాయి.

'అబ్బ! అన్ని పత్రిక లెందుకో! చదవడాని కేనా? ఈ బస్సులో కూచుని అన్నీ చదువుతుందా? దాదాపు డజను వరకుండొచ్చు ననుకున్నాడు. ఆమె వొడిలోని పత్రికల్ని అంచనా కడుతూ రవి.

ఆ అమ్మాయి కాస్సేపు విజయచిత్రలో పేజీలు అటూ ఇటూ తిరగేసి విసుగ్గా మూసేసింది. తర్వాత

(తరువాయి 19వ పేజీలో)

( 10వ పేజీ తరువాయి )

తల తిప్పి బస్సంతా ఓ మాట కలియజూసింది. ఓ మూల రవికేసి చూసి కంటి కొసలతో నవ్వినట్లు చేసి, తల తిప్పుకుని కిటికీ గుండా బయటకు చూడసాగింది.

ఆమె మొహంలోకి సూటిగా చూసిన రవి ఒక్కసారిగా ఆశ్చర్యపోయి "మై గాడ్" అప్రయత్నంగా అనుకున్నాడు మనసులో.

ముందుగా ఆ అమ్మాయిలో ఏమీ ప్రత్యేకత లేదనుకున్నా, ఇప్పుడా ఉద్దేశ్యాన్ని మార్చుకోవల్సి వచ్చిందతనికి.

ఆమె చాలా అందంగా వుంది నిజానికి. 'తనవైపు చూసి అలా కళ్ళతో నవ్వించెందుకనీ?' ప్రశ్నించుకున్నాడు తనుతాను. అతనికేమీ అర్థంకాలేదు.

'ఓహ్! చూస్తే పల్లెటూరి యువతిలా కన్పించినా, జయభాదురి తారలా వుంది. ఆ కోల మొఖంలో చేపల్లాంటి కాటుక కళ్ళు నిండుదనం తెచ్చి పెట్టాయ్. అన్నిటికన్నా ప్రత్యేకంగా రవికి నచ్చింది ఆమె ముక్కు. పొడుగ్గా, కొట్టొచ్చేలావుంది. తాను గంటపైగా ప్రయాణం చేస్తూ ఆ అమ్మాయిని అప్పుడే గుర్తించి నందుకు నొచ్చుకున్నాడు రవి.

"ఒరేయ్ రాజా! కాస్త ఆ పేపర్లోంచి తల బయటకు తియ్యరా బాబూ! ఆ కథల కార్డులు ఎలా చదవ గల్గుతున్నావురా!" రాజా చేతుల్లోంచి పేపరు లాగేశాడు రవి కొంచెం మోటుగా.

"అబ్బ! నిద్రపోనియవు! పేపరూ చదవనివ్వవు. ఏం చెయ్యమంటావురా!"

"నువ్వు పేపరు చదువుతావు. నేనేమో గోళ్ళు గిల్లుకుంటూ కూచుండాలి అవ్రా! అప్పుడేమో హాయిగా నిడిగా బయల్దేర దీశావు. తీరా బస్ స్టాండుకు వచ్చేసరికి బస్ బయల్దేరడానిక్కి సిద్ధంగా వుంది! బుక్ స్టాల్ కెళ్ళడానిక్కి టైము చిక్కి ఏడ్చిందా? ఏవో రెండు పత్రికలు కొంటే ఈ బోర్ రాకపోను"

రాజా మందహాసం చేశాడు "అదట్రా నీ ఏడుపు! దానికి నేనేం చెయ్యాలి? నువ్వు ముందే జాగ్రత్తపడి వుండకూడదూ!"

రాజా తన తప్పేమీ లేదన్నట్టుగా తేల్చి పారేయడం చూసి రవికి చిర్రెత్తుకొచ్చింది "హరి రాస్కెల్! హాయిగా ఇంట్లో కూచున్న నన్ను పెళ్ళి చూపులకు వెళ్ళొద్దాం పద పదమంటూ ఊపిరి సలపనంత వేగంగా బయలుదేరదీసి, ముందే జాగ్రత్త పడలేదని ఇప్పుడం

అతి త్వరలో...
వెలువడుతోంది!!

భాస్కర్ గారి

కొన్ని నిజాలు

(ఒక చక్కని - చిన్న గ్రంథం)

వెల రూ. 1-25

న్యూస్ ఏజెంట్లకు 25% కమీషన్.

వివరములకు : "కథాంజలి", 6-బి. మురుగేశ మొదలివీధి, మద్రాసు-600001.

,, : ఎ. తిరపతయ్య, పాన్ షాప్, హుజూరాబాద్ (కరీంనగర్ జిల్లా)

టూవా? ఇంకా నీకు న్యాయముంటావురా?' గాలి విసురుకు కళ్ళలో పడుతున్న క్రాఫింగును ఎడంచేత్తో వెనక్కి నెట్టేస్తూ చిరుకోపంగా అనబోయి వెంటనే నవ్వేశాడు రవి.

రాజా రెండు క్షణాలపాటు నవ్వుతున్న స్నేహితుని ముఖంకేసి చూసి ముగ్ధుడయ్యాడు. అంత చక్కటి నవ్వు నవ్వినందుకు మరోసమయంలో అయితే స్నేహితుని అభినందనంతో ముంచెత్తేవాడు రాజా.

"పోనీరా రవీ! వచ్చేవూరు సిద్ధిపేట అనుకుంటాను. అక్కడ కొనుక్కుందాంలే ఏదైనా మాగజైన్లు! అంత దాకా ఈ పేపరు చదువు" పేపరు రవి చేతికివ్వబోతూ అన్నాడు రాజా.

"వద్దులేరా! ఈ రాజకీయాలంటే నాకు తలనొప్పి. కొరివితో తల గోకినట్టు. న్యూస్ చదివి బుర్ర పాడు చేసుకోలేను గానీ ఒరేయ్! ఆ అమ్మాయికేసి చూడు. ఆమె చేతిలో చూడు ఎన్ని పత్రికలున్నాయో! అవన్నీ ఆవిడ చదువుతుందంటావా?', ఆ యువతి వేపు చూసి కనుబొమ్మలెగరేస్తూ అన్నాడు రవి


రాజా కుతూహలంగా చూశాడా యువతికేసి. చూసీ చూడగానే కల్లెయూరు రతని చప్పరించేశాడు, తర్వాత రవి కేసి తలతిప్పి మందహాసం చేస్తూ అన్నాడు "ఆవిడ అవన్నీ చదవడానికే కొనుక్కుంటుందనుకుంటున్నావా రవీ!"

రవికి అర్థంకాలేదు "మరెందుకూ?" అన్నాడు.

"నాగరికతరా బాబూ! నవ్యనాగరికం!!" బిగ్గరగా నవ్వేశాడు రాజా. ఆ అమ్మాయి చురుగ్గా తలతిప్పి వీరికేసి చూసింది. అయినా లక్ష్యపెట్టకుండా నవ్వుతూ "ఈ మాత్రం తెలియదురా రవీ! పైగా రచయితవు. ఈ రోజుల్లో ఓ. నా. మా. లు రాకపోయినా అంత పైన పుస్తకాలు చేతుల్లో పట్టుకు తిరగడం అందరికీ, ముఖ్యంగా ఆడపిల్లలకు ఓ ఫేషనై పోయింది" అన్నాడు రాజా.

రవి కంగారుపడి పోయాడు ఆ అమ్మాయి వింటేమోనని. కాని ఆమె ఇటు చూడటంలేదు. 'మూర్ఖుడా!' అని మనసులో తేలిగ్గా నిట్టూర్చి, రాజా తొడమీద గట్టిగా గిల్లాడు. 'కెవ్వు' మనబోయి తమాయించుకున్నాడు రాజా.

"రేయ్ ఫూల్! ఇదేం కాలేజిలో ఆడపిల్లల్ని ఏడిపించటంకాదు. జాగ్రత్త! ఆ పిల్లకి కోపంవచ్చిందంటే బస్సులోవున్న మొత్తం ప్రయాణీకులూ కలిసి మనల్ని సున్నంలోకి ఎముకైనా మిగల్చకుండా తన్నేయ



జె. జి. ఫిలిమ్స్‌వారి "పుణ్యంకొద్ది పురుషుడు" చిత్రంలో జయంతి, గోకిన రామారావు, ఝాన్సీ.

గంట" తోచంగా అన్న రవి మాటలకు తేలిగ్గా నవ్వేశాడు రాజు "ఎవర్రా నన్ను అన్నది? నే నన్నది అక్షరాలా నిజం" అన్నాడు తీవిగా.

స్నేహితుని ధీమాకు వొళ్లు మండింది రవికి "ఇంతకీ నువ్వేమనేదిరా! ఆ అమ్మాయికి చదువు రాదంటావా!"

"వచ్చేరాదు! రాకపోతే పందెం వేస్తాను"


"మరైతే ఆ విజయచిత్రా...... ఫిలింఫేరూ...... రీడర్స్ డైజెస్టూ, ప్రజా, సోషెల్, మరో ఇంగ్లీషు నవలా........!"

"అంతా డాబుకోసంరా నాయనా! ఈ రోజుల్లో ఇదో ఫ్యాషన్!! వెనకటికి ఎవడో చెప్పినట్టు 'పుస్తకం హస్తభూషణమ్......"

"ఏం తెలివిరాయ్! నోరుముయ్యి నాగుడురాయా!! ఎన్నో పైగాలకి చదువుతున్నారే, అట్టే సోయ్యక కథకోసం, ఆ అమ్మాయికి అ, ఆ...రాకపోతే పది హేను ఇరవై రూపాయలు ఖర్చు చేసి అవన్నీ ఎందుకు కొంటుందోయ్!" కసిరాడు రవి.

రాజు వెక్కిరింతగా నవ్వాడు "రవీ! నువ్వొట్టి అమాయకుడివిరా! ప్రపంచంలో ఏం జరుగుతూంది?— నాగరికత ఎంతగా మనుష్యుల్లో రూపుదిద్దుకుంది?...... అందులోనూ స్త్రీ వ్యక్తిత్వ రోజు రోజుకీ ఎలా రంగులు మారిపోతోంది! నీకేమైనా తెల్సురా? నాకు ఆశ్చర్య మేస్తుంది. ఇంతమాత్రం లోకజ్ఞానం ఏడకని వాడివి అంత పెద్ద రచయిత వెలా కాగలిగావూ? ఓరేయ్! ఈట్వంటీయత్ సెంచరీ మనిషి నీలా అందంగా వుండటం మంచిదే! కాని దానితోడు లోకజ్ఞాన ముండాలిరా. లేకపోతే ఈ సంఘం నిన్నో వెర్రివాని క్రింద జమ కడ్తుంది. చూడు! ఆ అమ్మాయి నిజంగా చదువు కున్నదే అయితే ఒక్క మాటైనా ఆ పుస్తకాలు విప్పి చదివింది! అసలా అమ్మాయిని చూస్తే తెలియటంలా? "పల్లెటూరి పిల్లాకని" గుర్కు తెల్పుతుండా తన పైగాలకి కాస్త లోకజ్ఞానాన్ని బోధించి మరీ చెప్పాడు రాజు.

రవి అంతా విన్నాడు కాని మాట్లాడలేదు. కొన్ని నిముషాలు నిశ్శబ్దంగా వుండిపోయాక మెల్లగా అన్నాడు




"సరే! ఆ అమ్మాయిని గూర్చిన చర్చ మనకెందుకు గాని, ఆ పీస్ ఫేర్ అడిగేద్దూ! కాస్త టైంపాస్ అవుతుంది"

"రాజు లొట్టలుపడ్డాడు "ఛ ఛ! నేను అడగ లేనురా! పాపం ఫిలింఫేర్ చదవలేకపోతే బెస్ట్ గడ వదా చెప్పు?" అన్నాడు సమాధానిస్తున్నట్టుగా.

రవి నవ్వాడు అందంగా కనుబొమలు ఎగరేస్తూ "ఏరా! ఇందాకటి శూరత్వ మేమైంట్రూ? మహా విమర్శించావుగా! పల్లెటూరి అమ్మాయ్ గా!! ఈ కాస్త చొరవ చెయ్యలేవూ? పైగా పెళ్ళి చూపులకు వెళుతున్నావ్!"

రవి మాటలు పూర్తి కాలేదు, సూపర్ ఎక్స్‌ప్రెస్ ఏదో బస్‌స్టాప్‌లో ఆగింది. రణగొణధ్వని, కాలింపు అరుపులు. దిగేవాళ్ళు, ఎక్కేవాళ్ళ హడావిడి ప్రారంభ మైంది.

రాజు సీట్లోంచి లేస్తూ "పదరా రవీ! కాస్త కాఫీ తాగొద్దాం. ఇక్కడ బస్సు మరో పావుగంటదాకా ఆగుతుందనుకుంటా" అన్నాడు.

"ఏ ఊరురా ఇది?"

"సిద్దిపేట అనుకుంటా!"

చేతిలోని డైలీ పేపరు సీటుమీద పడవేసి రాజు

కేశాడు రవి. మిత్రులిద్దరూ బస్ దిగి కాఫీ హోటల్ వైపు ఉత్సాహంగా నడిచారు.

★ ★ ★

కండక్టరు విజిల్ కొట్టడంతో సూపర్ ఎక్స్‌ప్రెస్ తిరిగి బయలుదేరింది. కుడివైపు కిటికీ దగ్గరగా రాజా కూర్చున్నాడు. ప్రక్కగా రవి ఆసీనుడయ్యాడు.

రాజా సిగరెట్ వెలిగించి కిటికీగుండా బయటకు చూస్తున్నాడు. రవికి సిగరెట్ అలవాటు లేదు. మళ్ళీ ఏ మాటు అన్నంతో తెలియజాలడు.

కొత్తగా ప్రయాణికులు ఎక్కడం వల్ల వెనక సీట్లు పూర్తిగా నిండిపోయాయి. ఇంకొకటి అమ్మాయి రవి వైపు రెప్ప వాల్చకుండా చూస్తున్నదల్లా అతను కూడా ఆ వైపు చూడటంతో చటుక్కున చూపులు తిప్పుకుంది.

రవి చొరవ చేసి ఆమెను ఫిల్మ్‌ఫేర్ అడిగాడు. మారు మాట్లాడకుండా తీసి రవి చేతిలో వుంచిందామె. రవి థాంక్స్ చెప్పి తీసుకుని పేజీలు తిరగేశాడు.

బస్సు చాలా స్పీడుగా పోతూంది. రవి ఫిల్మ్‌ఫేర్‌లోకి చూపులు మరల్చాడు. మధ్య మధ్య కళ్ళలోకి పడుతున్న క్రాఫింగును విసుగ్గా ఎడంచేత్తో వెనక్కి నెట్టేస్తూ ఏకాగ్రతలో పడిపోయాడు.

రాజా ఇటువైపు చూడకుండా కిటికీలోంచి బయట పరుగెత్తే ప్రకృతిని, చెట్లని, కొండల్ని, పచ్చని పొలాల్ని తన్మయంగా చూస్తున్నాడు.

ఆ యువతి తన పెద్ద పెద్ద కళ్ళతో రవిని ఆ మూలాగ్రంగా తిలకిస్తోంది. టైము మెల్లగా గడిచిపోతోంది. సూపర్ ఎక్స్‌ప్రెస్ సిద్దిపేట పట్టణ సరిహద్దులను దాటేసి చాలా దూరం వచ్చేసింది.

"టైమెంతరా రవీ!" అకస్మాత్తుగా ప్రశ్నించాడు రాజా.

"ఏమోరా" తల పైకెత్తకుండానే అన్నాడు రవి.

"అరె! చూసి చెప్పవోయ్"

"నేను చెప్పను"

"ఎందుకని?"

"ఎందుకు చెప్పాలోయ్! నీకూ ఏడ్చిందిగా రిస్టు వాచ్. పైగా ఎన్నిసార్లు అడుగుతావ్? ఇప్పుడెంత కట టైము?"

"కాస్త చెప్పరా బ్రదర్! నా వాచ్ ఆగిపోయినట్టుంది"

"చిట్టి తండ్రీ! అదా సంగతి, నేనూ అనుకున్నాను. అయినా! వాచీకి ఇచ్చే కీల్పు లేనివాడివి పెళ్ళెందుకు చేసుకుంటున్నట్టు?"

"దానికీ దీనికీ ఏమిట్రా సంబంధం?" అంటూ ఇటువైపు తిరిగిన రాజా ఆశ్చర్యపోయాడు. రవి దీక్షగా ఫిల్మ్‌ఫేర్‌లో తలదూర్చి మాట్లాడేస్తున్నాడు. అంత దాకా రవిని కళ్ళార్పకుండా పరికిస్తున్న ఆ అమ్మాయి రాజా ఇటు తిరగటంతో చటుక్కున చూపులు తిప్పుకుంది.

"ఒరే! ఈ ఫిల్మ్‌ఫేర్ ఎక్కడిదిరా!" అప్పుడే దాన్ని గుర్తించిన రాజా అనుమానంగా అడిగాడు.

"ఆ అమ్మాయిది" రవి ఇంకా తలయెత్తలేదు.

"నీ కెప్పుడిచ్చిట్టూ!"

"ఇంత క్రితమేరా"

"నువ్వు అడిగావా? ఆవిడే ఇచ్చిందా!"

రాజా తలెత్తి నవ్వాడు "రాజా! అడగంది ఇవ్వడానికి ఆవిడకేం ఇంటరెస్టురా? నేనే అడిగాను"

"ఇదన్యాయంరోయ్! పల్లెటూరు అమ్మాయిల్ని పనిగట్టుకు పత్రిక అడగటం?" రాజా తమాషాగా నవ్వాడు.

"ఛ ఛ! పిచ్చి జోకులొద్దు! ఆ అమ్మాయి వింటే కంట్రీబ్రూట్స్ అనుకుంటుంది" రవి చటుక్కున ప్రక్కసీటు వైపు చూశాడు. ఇంకేముంది ఆ అమ్మాయి విననే వింది.

కాని ఆమె వదనం ఆగ్రహంగా లేదు. మెరుపులా మందహాసం చిందించి, దృష్టి మళ్ళించి అటువైపు చూడసాగింది.

రవి ఒక్క క్షణం ఆశ్చర్యపోయి అయోమయంగా స్నేహితుడి వంక చూశాడు.

"ఊళావురా ఎలా వర్ణించావో! మంచి కవిలా పల్లెటూరు బాపతని" రాజుకూడా ఫక్కున నవ్వేశాడు.

రాజు ఇక మాట్లాడలేదు. నిశ్శబ్దంగా పత్రిక తిరగేస్తూ వుండిపోయాడు. మరోగంటదాకా రాణిగంజ్ దాటాక మరోక్కసారి తన చూపుల్ని ఆ యువతి వైపు ప్రసరింప జేశాడు రవి. ఆమెకూడా ఇటువేపే చూస్తోంది. ఇద్దరి చూపులు ఈసారి సూటిగా కలుసుకొని విడిపోయాయ్.

రవి మెదడులో ఆ అమ్మాయి విపరీతంగా ఆకర్షిస్తోంది. ఆమెతో మాట్లాడాలనీ, పరిచయం కల్పించుకోవాలనీ అతని మనస్సు అవ్యక్తంగా ఆరాట పడుతోంది. కాని అది సభ్యత కాదని మిన్నకుండిపోయాడు.

మాచర్ల ఎక్స్‌ప్రెస్ టాంకుబండ్ దాటి హైదరాబాదులో ప్రవేశించింది. మిత్రులిద్దరు కోటి రాగానే దిగేశారు. దిగేముందు ఫిలింఫేర్ ఆ అమ్మాయికిచ్చేస్తూ "మెనీ థాంక్సండీ!" స్నేహ పూర్వకంగా వీడ్కోలు చెప్పాడు రవి.

"నమస్తే!" ఆ అమ్మాయికూడా మందహాసం చేస్తూ చేతులు జోడించింది.

రవి ముందుకు వెళ్ళిపోయాడు. పోతూ చివరి మెట్టు మీద ఆగి ఆమెవైపు చూశాడు. ఇటువైపే తననే చూస్తోంది. తల్పగా పెదిమలువిప్పి నవ్వింది. తను దిగేవాడు నవ్వుతూనె

బస్సు ముందుకు పోయింది.

★ ★ ★

రవి, రాజు ఆప్తమిత్రులు, ఒకే గ్రామంలో ప్రక్క ప్రక్కగా వున్నాయి ఇద్దరి గృహాలు. రవి తండ్రి వెంకటేశ్వర్లూ, రాజు తండ్రి పరంధామయ్యగారూ మంచి స్నేహితులు. ఇద్దరూ భారత స్వాతంత్ర్య మహా సంగ్రామంలో పాల్గొన్నవారె, మంచి సంస్కార హృదయులు. ఇరువురు కల్సి అభ్యుదయ మార్గంలో నడుస్తూ సమిష్టి వ్యవసాయం చేసేవారు.

అయితే రెండు సంవత్సరాలక్రితం తన తండ్రి వెంకటేశ్వర్లుగారు అకస్మాత్తుగా గుండెజబ్బుతో పోవడంతో రవి తన మెడిసన్ చదువు మూడవ సంవత్సరంతో ఆపుచేసి వ్యవసాయ రంగంలోకి దిగాల్సి వచ్చింది.

రవి చదువు ఆపుచేసి వ్యవసాయం చేయటం పరంధామయ్యగారికి నచ్చలేదు. ఆయన రవినికూడా తన కుమారునిలాగే భావించు కున్నాడు. అందుకే "ఆ వ్యవసాయం సంగతి వదిలెయ్యి రవీ! నాకు ఓపికున్నంత వరకూ నేను చూస్తాను. నువ్వా మెడిసన్ పూర్తి చెయ్యి బాబూ!!" అని పరంధామయ్య గారెంత చెప్పినా రవి వినలేదు. "వద్దులే బాబాయ్! ఎప్పటికైనా ఈ పొలం చూడాల్సిన బాధ్యత నాదేగా. ఇప్పట్నించే పొలం పని నేర్చుకుంటే మంచిదేగా' అని ఇంటివద్దనే వుండిపోయాడు.

వెంకటేశ్వర్లు గారికి ఇద్దరే సంతానం. కూతురు రాధ మొదటిది. తర్వాత వాడు రవి. రాధకన్నా రెండేళ్ళు చిన్నవాడు రవి.

ఏడాదిక్రితమే రాధకు కేశవ్‌తో వివాహమయింది. వెంకటేశ్వర్లుగారు మరణించటంతో రెండు కటుంబాలకూ పరంధామయ్యగారే పెద్ద దిక్కయ్యారు. రాధ పెళ్ళి ఆయనే దగ్గరుండి, తన చేతులమీదుగా జరిపించాడు. రవికి ఆయనంటే చాలా గౌరవం. ఏ సలహా అయినా వెళ్ళి ఆయన్నే అడిగేవాడు.

రాధ భర్త కేశవ్ హైదరాబాదు ఆంధ్రా బాంక్‌లో ఉద్యోగి. అతని తల్లి, తండ్రులు అక్కడకు దగ్గరేవున్న ఏదో పల్లెటూరులో వుంటారు. అదే కేశవ్ వాళ్ళ స్వగ్రామం.

ఉద్యోగ రీత్యా కేశవ్ రాధతో హైదరాబాదులో వుంటున్నాడు.

మిత్రులిద్దరు తలుపుతట్టి ఇంట్లో ప్రవేశించేసరికి రాధ వంటగదిలో ఏదో పనిలో నిమగ్నమైవుంది.

కేశవ్ లేనట్లుంది ఇంట్లో, ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది.

"అక్కయ్యా!" అని పిలుస్తూ లోపలికి వెళ్ళాడు రవి.

"ఎవరూ?" అంటూ బయటకు వచ్చిన రాధ వదనం, రవిని చూడగానే ఆనందంతో వికసించింది.

"రవీ! "ఎప్పుడొచ్చావురా? ఇంటివద్ద అంతా బాగున్నారా? రాజు రాలేదూ? ఇంత ఆలస్యమైందేమిట్రా?" ముందుకువచ్చి తమ్ముని చేతుల్ని తన చేతుల్లోకి తీసుకుని ఆప్యాయంగా స్పృశిస్తూ ప్రశ్నల వర్షం కురిపించింది.

"అలసిపోయిందా అక్కయ్యా! నీ ప్రశ్నల వరం పద" రవి ఫక్కున నవ్వాడు.

"పోరా నీకెప్పుడూ వేళాకోళమే!" రాధ చిరునవ్వుతో తమ్మునివైపు చూసి "ఇంతకీ రాజు రాలేదేమిట్రా!" అని అనుమానంగా ప్రశ్నించింది.

"హాయ్ రాధక్కా! కుశలమా? బావగారెచ్చటికి దయచేసి యుండిరి?" రాజు లోనికివస్తూ నాటక ఫక్కీలో అన్నాడు.

రాధ సంభ్రమంగా చూసింది తననివైపు. "ఏమిటి తమ్ములుంగారు! ఇంట్లోకి వచ్చికూడా ఇంత సేపూ ముఖం చాటేశా రెందుకూ?" అంది నవ్వుతూ.

రాజు అప్పటికే పాంటు మార్చి లుంగీ కట్టుకున్నాడు. "ఏది! వస్తూనే తున్నాగా! ఇంట్లో అడుగుపెట్టి, పెట్టడంతోనే రవిగాడు ముందు దూసుకువచ్చాడు లోపలికి. ఈలోగా నేను బట్టలు మార్చుకున్నా" స్టూలు లాక్కుని కూచున్నాడు రాజు.

"ఓహో! ఎంతయినా కాబోయే పెళ్ళికొడుకువుగా! ఇప్పట్నించి, యాక్టివ్‌గా వుండటం నేర్చుకుంటున్నా వన్నమాట" [సశేషం]

✻✻✻✻✻✻✻✻✻✻✻:✻✻✻✻✻✻✻✻✻


# కథాంజలి

[కథల మాస పత్రిక]

స్థాపితం: 1938

✕

విడి ప్రతి ... ... 0-40 పైసలు

సం॥ చందా ... ... రూ. 7-50

(రెండు ప్రత్యేక సంచికలతో సహా)

అన్ని హిగ్గిన్ బాథమ్స్ బుక్ స్టాలులలోనూ దొరుకును.


✻✻✻✻✻✻✻✻✻✻✻:✻✻✻✻✻✻✻✻✻




## మగరాయుడు

ఆంధ్రుల అందాల నటుడుగా పేరుగాంచిన హరనాథ్ కాలం వేసిన కాటుకు గురియై కొన్నాళ్ళు మరుగున పడినా అతనిలోని మంచితనం యీనాడు మరల గుర్తింపులోకి తెచ్చింది.

ఫణి భూషణ్ మూవీస్ వారు సమర్పించు "మగరాయుడు" చిత్రంలో హీరోగా అవకాశం యిచ్చారు. ఏడుగురి అమ్మాయిల విభిన్న మనస్తత్వాలతో కూడిన ఇతివృత్తంతో చక్కటి సెంటిమెంటుతో కూడిన సమస్యాత్మక చిత్రం - "మగరాయుడు."

బి.ఏ. సుబ్బారావు దర్శకత్వాన విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, విజయనగరం, గుంటూరు, నూజివీడు, కర్నూలు జిల్లా ఎర్రగుంట్లపాడు, నాగార్జున సాగర్ మొదలగు చోట్ల పూర్తి ఔట్‌డోర్ చిత్రంగా రూపొందించబడు యీ చిత్రానికి ఛాయాగ్రాహకుడు మల్లీ ఇరాని.

ఈ చిత్రంలో ప్రముఖ తారలతో పాటు కొత్త తారలుకూడా పాల్గొంటారు.

కథ: బ్రహ్మాండం, రచన: పినిశెట్టి, సంగీతం: చలపతి రావు, పాటలు: కొసరాజు, నిర్వహణ: కె. వి. రామారావు, నిర్మాత: బి. రామారావు.

★ ★ ★

## గాజుల కిష్టయ్య

రవి కళా మందిర్ పతాకం క్రింద శ్రీయుతులు ఆదుర్తి భాస్కర్, యం. యస్. ప్రసాద్‌గార్లు సుప్రసిద్ధ దర్శకులు శ్రీ ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వంలో